శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

దేవాదాయధర్మాదాయశాఖ

చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానం

**మోపిదేవి**, మోపిదేవి మండలము, కృష్ణాజిల్లా. ఫోన్ : 08671 - 257240.



## శ్రీ స్వామివారి కళ్యాణం

**ది. 1-2-2017**

**బుధవారం**

## శ్రీ స్వామివారి రథోత్సవం

**ది. 2-2-2017**

**గురువారం**


శ్లో॥ ధీరం వీరం మహాబాహుం సేనానిం సుర పూజితమ్ ।
సుబ్రహ్మణ్య మహం వందే మోహినీపుర సంస్థితమ్ ॥

**శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు ది. 31-1-2017 జయవారం నుండి ది. 4-2-2017 స్థిరవారం వరకు**






శ్రీ స్వామివారి నాగపుట్ట





శ్రీ స్వామివారి రథం



శ్రీ గోకులం



# శ్రీ స్వామివారి కళ్యాణమహోత్సవములు



## వార్షిక బ్రహ్మోత్సవములు

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ దుర్ముఖినామ సంవత్సర మాఘ శుద్ధచవితి జయవారం అనగా ది. **31-1-2017** నుండి శుద్ధ అష్టమి స్థిరవారం అనగా ది. **4-2-2017** వరకు మోపిదేవి గ్రామములో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులైన **శ్రీవల్లీ దేవసేనా సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి** వారి **"కళ్యాణ మహోత్సవములు"** అత్యంత వైభవోపేతముగా జరుగును. ప్రతిరోజు ఉదయం,సాయంత్రం నిత్యోపాసన, బలిహరణ, యధావిధిగా జరుగును. కావున ఆగమఉత్సవాది క్రతువులకు సాంస్కృతిక కార్యక్రమములకు బంధుమిత్ర సపరివార సమేతముగా విచ్చేసి శ్రీస్వామివారిని,అమ్మవార్లను దర్శించి, తీర్ధప్రసాదములు స్వీకరించి శ్రీస్వామివారి కృపకుఅనుగ్రహపాత్రులై తరించగోరుచున్నాము.

ఆహ్వానించువారు



**ఆనువంశిక ధర్మకర్తలు**
(చల్లపల్లి రాజావారి వంశీయులు)

**ఎమ్.శారదాకుమారి**
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారిణి
మరియు వైదిక,పరిపాలన సిబ్బంది

ఫోన్ : 08671 - 257240



# స్థలపురాణము



వేదవ్యాసులవారు అష్టాదశ పురాణముల సృష్టికర్త, వారు స్కాందపురాణములో సహ్యాద్రి ఖండమునందు దక్షిణ భారతదేశమున కృష్ణానది తీర్థమందలి తీర్థములను, పుణ్యక్షేత్రములను పేర్కొనుచూ నేడు మోపిదేవిగా పిలవబడుచున్న ఆనాటి మోహినీపురమును ఈ క్రింది విధముగా ప్రస్తుతించెను.

శ్లో ॥ వ్యాఘ్రస్య పూర్వ దిగ్భాగే కుమారక్షేత్రముత్తమమ్ । సుబ్రహ్మణ్యో వసద్యత్ర భుక్తిముక్తి ఫలప్రదః ॥ అని వ్యాస మహర్షి స్కంద పురాణములో సహ్యాద్రి ఖండమున కృష్ణానది తీరప్రాంత క్షేత్రములను పేర్కొనబడెను. ఒకానొక సమయమున సనక సనందనాది మహర్షులు పార్వతీ పరమేశ్వరుల దర్శనార్థమై కైలాసమునకు రాగా అపుడు బాలుడగు కుమారస్వామి తల్లియగు పార్వతీదేవి అంకముపై కూర్చుండి జఢధారులై జటాజూటములతో, కాషాయ వస్త్రములతో, కమండలముతో నున్న ఆ మహర్షులను జూచి బిగ్గరగా నవ్వెను. అపుడు తల్లియగు పార్వతీదేవి కుమారుని మందలించగా స్వామి అందులకు పశ్చాత్తాపముతో తద్దోషనివృత్తికై ప్రాయశ్చిత్తముగా తపమొనరించుకొనదలచి యుగాంతము వరకు భూలోకమునందలి నేటి మోపిదేవి ప్రాంతమున సర్పరూపము ధరించి వల్మీకమందు నివసించుచూ తపమొనర్చుకొనుచుండెను.

వేదములకు నిలయము కర్మభూమియగు దక్షిణ భారతమున వింధ్యపర్వతము అను గొప్ప పర్వతము కలదు. ఆ వింధ్య పర్వతరాజు ఇలపై నిఖిలపర్వతములతో స్పర్ధ నొంది తన గొప్పతనమును లోకవిదితము చేయదలచి అన్ని పర్వతములపై తన ఆధిపత్యమును నిరూపించుటకై గర్వముతో విర్రవీగి నిట్ట నిలువుగా పెరిగిపోసాగెను. వింధ్య పర్వతము అటుల ఆకాశమున గ్రహమార్గమును, నక్షత్రమార్గమును అధిగమించి ఆదిత్యాది గ్రహగతులను, నక్షత్ర గతులను అడ్డగించి చతుర్దశ భువనములైన ఈ రేడు పద్నాలుగు లోకముకు కాలగణనకు ఆటంకము కలిగించెను.

సమస్త లోకాలకి తల్లిదండ్రులైన ఆదిదంపతులగు ఉమామహేశ్వరులు, లక్ష్మీనారాయణులు, వాణీహిరణ్యగర్భులు సకల లోకాలకు కీడువాటిల్లుటచే తల్లడిల్లి సర్వప్రాణకోటికి అభయమిచ్చి ఈ ఆపద నుండి ఉద్ధరణ మార్గమును చూపువాడు వింధ్యపర్వతమునకు ఆచార్యుడైన అగస్త్యమహర్షియే అని నిశ్చయించి అగస్త్యుని గావించి కర్తవ్యమును సూచించగా వారి ఆదేశమును శిరసావహించి త్రిశక్తి సమేతులైన త్రిమూర్తులకు నిజప్రణామములర్పించి వారిని వీడుకొని తన భార్యయైన లోపాముద్రతోను తన శిష్యులతోను స్వస్థానమైన కాశీ పట్టణమునుండి బయలుదేరి వింధ్య పర్వతుని వద్దకు వచ్చెను. వింధ్యుడు తన గురువైన అగస్త్య మహాఋషిని చూసి పూర్తిగా శిరస్సువంచి సాష్టాంగ ప్రణామము చేసెను. అపుడు అగస్త్యమహాఋషి నేను భార్యా, శిష్య సమేతముగా దక్షిణ దేశ సందర్శనార్థామై వెళ్ళుచున్నాను. కావున మరల నేను తిరిగి వచ్చునంతవరకు నీవు ఇటులనే యుండవలెనని ఆజ్ఞాపించి దక్షిణ దేశయాత్రకు బయలుదేరెను. ఆ యాత్రామార్గములో కృష్ణా తీరమునున్న మోహినీపురం అనగా మోపిదేవి చేరి, కృష్ణానదిలో స్నానమాచరించి సంధ్యావందనాది తపములు ఆచరించుటకు అచటనున్న ఒక పెద్ద వటవృక్షము వద్దకు వచ్చెను. ఆ ప్రాంతమంతయూ ఫలపుష్పాదుతో చాలా అందముగా, ప్రశాంతముగా యున్నది.

అచట విరోధ జంతువులైన పాము, ముంగిసలు, మయూర సర్పములు, స్నేహముగా గెంతులు వేయుచున్నవి. ఆ ప్రాంతమంతయూ పెద్ద పెద్ద వల్మీకములతో యుండెను. అందు ఒక పెద్ద వల్మీకముల కోవలలోనుండి ఒక దివ్యమైన, రంగురంగుల కాంతి పుంజముల తేజస్సుతో ఆ వల్మీకము యొక్క కోవలన్నియు దేదిప్యమానముగా ప్రకాశించుచూ ఆ వల్మీకములో నుండి **"ఓం నమశ్శివాయ"** అను పంచాక్షరీ మంత్ర శబ్దము ధ్వనించుచున్నది. అపుడు అగస్త్యులవారు ధ్యానములో నుండి దివ్యదృష్టిలో పరికించగా కుమారస్వామి శాప పరిహార్ధం ఇచట తపస్సు చేసుకొనుచుండెను అని గ్రహించెను.

అప్పడు మహర్షుల వారు వల్మీకములోనున్న (పుట్టలోపల) సర్పరూపములో, వేయిపడగలతో నున్న ఒక దివ్యమైన లింగమును బయటకు తీసి పుట్టపైన ప్రతిష్ఠించి ఈ క్షేత్రమునకు **'కుమారక్షేత్రము'** అని నామకరణము చేసిరి.

తరువాత కొంతకాలమునకు దేవరకోట సంస్థానాధీశులైన **చల్లపల్లి శ్రీమంతురాజా యార్లగడ్డ వారి వంశీయులు** స్వామివారికి నిత్యధూపదీప నైవేద్యములకు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా శిఖర, గోపుర మండపములతో ఆలయమును నిర్మించి తరించితిరి. ఈ గ్రామమునకు పూర్వము **'మోహినీ పురం'** అని నామధేయము. ఇది కాలక్రమేణా **"మోపిదేవి"**గా ప్రసిద్ధి చెందినది.

**స్వామివారి మహాత్యము :** ముఖ్యంగా సంతానము లేనివారు వివాహంకానివారు, ఆర్థికంగా ఇబ్బందులున్నవారు, శత్రు భయము వెంటాడుచున్నవారు, రాహు, కేతు, కుజ, సర్పదోషములున్నవారికి ఈ స్వామి కొంగుబంగారము. ఇచట పుట్టు వెంట్రుకలు, చెవిపోగులు, అన్నప్రాశన, నామకరణములు, పూజలు, రుద్రాభిషేకములు, నిత్య కళ్యాణములు చేసుకొని వారి కోర్కెలు నెరవేర్చుకొని నిత్య అన్నప్రసాదములు సీక్వరించుచూ శ్రీస్వామివారి కృపకు పాత్రులై భక్తులు తరించుచున్నారు.



# శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమములు



**ది. 31-1-2017 మాఘశుద్ధ చవితి జయవారం ఉదయం 10 గంటలకు**

**"శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట"**

శ్రీ స్వామివారికి పట్టువస్త్రములు సమర్పించు విశిష్ట అతిథులు :

**గౌ॥ శ్రీ పైడికొండల మాణిక్యాలరావు గారు**
దేవాదాయ ధర్మాదాయశాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

**గౌ॥ శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు**
ఉపసభాపతి, శాసనసభ - ఆంధ్రప్రదేశ్

రాత్రి 7 గంటలనుండి : యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం,ఋత్విగ్వరణ,అంకురారోపణ, వాస్తుపూజ, ధ్వజారోహణము, బలిహరణ, ధ్వజపట ప్రతిష్ఠాపన, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధ ప్రసాద వినియోగము.

**ది. 1-2-2017 మాఘశుద్ధ పంచమి బుధవారం**

ఉదయం : ప్రభాతసేవ, ప్రాతఃకాలార్చనలు, పంచామృతస్నపన, నిత్యహోమము, బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్ధప్రసాద వినియోగము.

సాయంత్రం గం॥**3-30** ని॥లకు శ్రీస్వామివారిని **"శేషవాహనముపై గ్రామోత్సవము"** రావివారిపాలెం గ్రామంవరకు

సాయంత్రం గం॥**6-30** ని॥లకు శ్రీ స్వామివారి **"ఎదురుకోలు ఉత్సవము"**

రాత్రి **8** గంటలకు శ్రీ స్వామివారి **"దివ్య కళ్యాణ మహోత్సవము"** అనంతరము **"నంది వాహనోత్సవము"**





**ది. 2-2-2017 మాఘశుద్ధ షష్ఠి గురువారం**

ఉదయం : ప్రభాతసేవ, ప్రాతఃకాలార్చనలు,పంచామృతస్నపన,నిత్యహోమము, బలిహరణ, నీరాజనమంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగము.

రాత్రి : 8 గంటలకు **"శ్రీ స్వామివారి రథోత్సవము"**

**ది. 3-2-2017 మాఘశుద్ధ సప్తమి శుక్రవారం**

ఉదయం: ప్రభాతసేవ, ప్రాతఃకాలార్చనలు, పంచామృతస్నపన, నిత్యహోమము, బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగము.

ఉదయం: 9 గంటలకు **వసంతోత్సవము, అవభృథస్నానోత్సవము,**

శ్రీ సుబ్రహ్మణ్యమాల దీక్షావిరమణ కార్యక్రమము, పూర్ణాహుతులు,**శ్రీ స్వామివారి గ్రామోత్సవం**

మధ్యాహ్నం : 3-00 గంటలకు **వేదవిద్వత్‌సభ - పండిత సత్కారము**

రాత్రి : 7-00 గంటలకు **"శమీవృక్షపూజ"**

రాత్రి 8-00 గంటలకు **"శ్రీ స్వామివారి మయూర వాహనోత్సవము"** రావివారిపాలెం గ్రామము వరకు

అనంతరం ధ్వజఅవరోహణ కార్యక్రమము

**ది. 4-2-2017 మాఘశుద్ధ అష్టమి శనివారం**

ఉదయం : ప్రభాతసేవ, ప్రాతఃకాలార్చనలు, పంచామృతస్నపన, నీరాజన మంత్రపుష్పము.

ఉదయం 10 గంటలకు : **"సుబ్రహ్మణ్య హవనము"** అనంతరం తీర్థప్రసాద వినియోగము.

సంతానంలేనివారు, వివాహంకానివారు, ఆరోగ్యంకొరకు, ఉద్యోగం కొరకు ఈ పూజలో పాల్గొనుటకు దేవస్థానం కార్యాలయమునందు ది.3-2-2017 సాయంత్రం 6-00 గంటలలోపు రూ. 2,500/- చెల్లించి రశీదు పొందవలెను

రాత్రి 7 గంటలకు : **ద్వాదశ ప్రదక్షిణలు**

రాత్రి 8 గంటలకు : శ్రీ స్వామివారి **"పుష్పశయ్యాలంకృత పర్యంకసేవ"** తీర్థ ప్రసాద వినియోగము"

## ఉదయం జరుగు పూజలు

| | | |
|---|---|---|
| 1. మహన్యాసపూర్వక రుద్రాభిషేకం (ఇద్దరికి) | - | రూ.516/- |
| 2. అభిషేకం (ఇద్దరికి) | - | రూ.60/- |
| 3. కుట్టుపోగులు | - | రూ.60/- |
| 4. నామకరణం,అక్షరాభ్యాసం,అన్నప్రాసన | - | రూ.150/- |
| 5. సర్పదోషనివారణపూజ | - | రూ.280/- |
| 6. ఊయల | - | రూ.80/- |
| 7. పాలపొంగళ్ళు (గ్యాస్‌స్టౌవ్‌పై) | - | రూ.20/- |
| 8. కేశఖండన | - | రూ.10/- |
| 9. నాగప్రతిష్ట | - | రూ.5,116/- |
| 10. నిత్యకళ్యాణం | - | రూ.1,116/- |

## సాయంత్రం జరుగు పూజలు

| | | |
|---|---|---|
| 1. రజిత బిల్వార్చన | సా॥గం.5-30ని॥లకు | రూ.55/- |
| 2. ఊంజలసేవ | రా॥ 7గంటలకు | రూ.55/- |

### శాశ్వత పూజలు

| | |
|---|---|
| 1. శాశ్వత అభిషేకము సం॥లో ఒకరోజు | - రూ.3,500/- |
| 2. శాశ్వత కళ్యాణము సం॥లో ఒకరోజు | - రూ.10,000/- |
| 3. శాశ్వత అన్నదానం | - రూ.5,000/- |

**www.mopidevitemple.com/org**
వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్ డొనేషన్ ఆప్షన్‌ను క్లిక్‌చేసి
వివిధ రకముల పూజలు ముందుగా బుక్ చేసుకొనవచ్చును. మరియు
అన్నదానం విరాళములు ఇచ్చువారు ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చును

## దేవస్థానములో 2017 సంవత్సరములో జరుగు స్మార్త వైదిక కార్యక్రమములు

1-1-2017 ఆదివారం ఆంగ్లసంవత్సరాది
11-1-2017 బుధవారం ఆరుద్రోత్సవము (శివముక్కోటి)
31-1-2017 మంగళవారం నుండి 4-2-2017 శనివారం వరకు
శ్రీస్వామివారిబ్రహ్మోత్సవములు
1-02-2017 బుధవారం మాఘశుద్ధపంచమి శ్రీస్వామివారి కళ్యాణం
2-02-2017 గురువారం మాఘశుద్ధషష్ఠి శ్రీస్వామివారి రథోత్సవం
3-02-2017 శుక్రవారం మాఘశుద్ధసప్తమి వసంతోత్సవము-సుబ్రహ్మణ్యమాల దీక్షావిరమణ
4-02-2017 శనివారం మాఘశుద్ధఅష్టమి శ్రీస్వామివారి పుష్పశయ్యాలంకృత పర్యంకసేవ
24-02-2017 శుక్రవారం మహాశివరాత్రి
29-03-2017 బుధవారం ఉగాది (తెలుగుసంవత్సరాది)
24-05-2017 బుధవారం వైశాఖ మాసశివరాత్రి-లక్షమల్లెల కుసుమార్చన
16-7-2017 ఆదివారం నుండి ది.18-07-2017 వరకు శ్రీ స్వామివారి పవిత్రోత్సవములు
19-7-2017 బుధవారం ఆడికృత్తిక (శ్రీ స్వామివారి జన్మనక్షత్రం)
25-8-2017 శుక్రవారం వినాయకచవితి
21-09-2017 గురువారం నుండి ది.30-09-2017 శనివారం వరకు దేవిశరన్నవరాత్రి ఉత్సవములు
30-09-2017 శనివారం విజయదశమి (దసరా)
23-10-2017 సోమవారం నాగుల చవితి
4-11-2017 శనివారం కార్తీకపౌర్ణమి ( జ్వాలాతోరణం)
16-11-2017 గురువారం కార్తీక మాసశివరాత్రి-లక్ష బిల్వార్చన
24-11-2017 శుక్రవారం సుబ్రహ్మణ్య షష్ఠి



ఆసక్తిగల భక్తులు ప్రతిరోజు రాహు కేతు సర్పదోష నివారణ పూజలు మరియు నాగ ప్రతిష్ఠ కార్యక్రమం జరిపించుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ దేవస్థానములలో ఒకటిగా వెలుగొంది భక్తకోటి కొంగుబంగారమై కలియుగ ప్రత్యక్ష దైవముగా భక్తుల నీరాజనాలు అందుకుంటున్న పురాతన క్షేత్రమైన కృష్ణాజిల్లా, మోపిదేవి గ్రామములో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకుని రాహు కేతు సర్పదోషములు నివారణ చేసుకోండి.

కుజదోషం,రాహు,కేతుదోషం, సర్పదోషం ఉన్నవారు దోష నివారణార్థం దేవతాసర్పం కొలువైవున్న మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరుణ్ణి దర్శించి అభిషేకాలు చేసుకుంటే వివాహం కానివారికి వివాహం జరుగుతుంది. పిల్లలు లేనివారికి పిల్లలు పుడతారు. చర్మవ్యాధులు, దృష్టిలోపం, వినికిడి లోపం, ఉన్నవారికి ఫలితం కనబడుతుందని భక్తుల నమ్మకం. భారతదేశం నలుమూలల నుండి మొక్కుబడులు తీర్చుకునేందుకు అశేషంగా భక్తులు ఇక్కడికి వస్తుంటారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి కోనేరు పునఃనిర్మాణం జరుగుచున్నది. విరాళములు ఇవ్వదలచిన దాతలు కార్యాలయంనందు సంప్రదించగలరు.

దూరప్రాంతములనుండి వచ్చు భక్తులు సౌకర్యార్థం కాటేజీలు నిర్మాణంనకు ప్రతిపాదనలు జరుగుచున్నది. విరాళములు ఇచ్చుదాతల పేర్లు శిలాఫలకములపై వేయబడును

"అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్ని దానముల కన్న అన్నదానం మిన్న

శ్రీ స్వామివారి ఆలయం నందు"నిత్యఅన్నదానము" జరుగుచున్నది నిత్యఅన్నదాన పథకము నకు విరాళము ఇచ్చు దాతలు స్వయముగా గాని లేదా కార్యనిర్వహణాధికారి, శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానము, మోపిదేవి పేరున డి.డి. ద్వారాగాని, ఎం.ఓ. ద్వారాగాని పంపించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

శ్రీ స్వామి వారికి ప్రతి నిత్యము సాయంత్రం గం.5-30 ని॥లకు రజత బిల్వార్చన, గం.6-30 ని॥లకు పంచహారతులు, చతుర్వేదస్వస్తి ,7 గంటలకు ఊంజలసేవ జరుపబడును.

గమనిక : శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములలో ఆలయమునందు శాంతికళ్యాణములు, వివాహములు,అర్జితసేవలు జరుపబడవు.

శ్రీ స్వామివారిని దర్శించు వేళలు : ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు

గమనిక : అభిషేకము టిక్కెట్లు ప్రతిరోజు ఉదయం 6 గంటలనుండి మధ్యాహ్నం గం. 12-30 ని॥ల వరకు ఇవ్వబడును



శ్రీమంతురాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్ వారు



ఈ క్షేత్రం విజయవాడకు 70 కి.మీ. దూరములో కృష్ణానది తీరంలో విజయవాడ -అవనిగడ్డ జాతీయ రహదారిపై ఉన్నది. ఈ క్షేత్రమునుండి 10 కి.మీ. దూరంలో పెదకళ్ళేపల్లి, 25 కి.మీ. దూరంలో శ్రీకాకుళం, 30 కి.మీ. దూరంలో హంసలదీవి (సాగరసంగమం) క్షేత్రములు దర్శనీయములు.

**website : www.mopidevitemple.org**

కమల ఆఫ్‌సెట్ సెల్ : 7730993999